సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 08 ఏప్రిల్ 2025 | పేజీలు 8

# ప్రగతి పనులను వేగవంతం చేయండి

- పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- త్రాగునీటి సరఫరా మరింత మెరుగుపరచండి
- నగరపాలక అధికారుల సమీక్షలో మంత్రి టీజీ.భరత్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో ప్రగతి పనులున వేగవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ అతిథిగృహంలో మంత్రి, నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు అన్ని విభాగాల అధికారులతో నగర అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు సంబంధించిన రహదారుల నిర్మాణ పనుల్లో జాప్యం చేయొద్దని పేర్కొన్నారు. రాజ్‌విహార్ సమీపంలో హంద్రీ ఒడ్డున

మిగతా 2లో



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్




# అభివృద్ధిలో అట్టడుగున కర్నూలు జిల్లా



ఉపాధి పనుల (ఫైల్‌ఫోటో)

- స్పష్టం చేసిన ప్రభుత్వ ఆర్థిక సర్వే ఫలితాలు
- నిత్యం కరవు ఛాయలే
- ఏటీ పని కోసం వలస వెళ్లే దృశ్యాలు ఆవిష్కృతం
- వేదవతి,ఆర్డీఎస్,గుండ్రేవుల పై కనిపించని శ్రద్ధ
- పూర్తి కాని 63 చెరువులకు నీటిని నింపే పనులు
- అటకెక్కిన గురు రాఘవేంద్ర ఎత్తిపోతలను పట్టాలకెక్కించే పనులేవి?
- నేడు జిల్లా ఇంఛార్జ్ మంత్రి అధ్యక్షతన జిల్లా సమీక్ష మండలి సమావేశం

**కర్నూలు మేజర్‌న్యూస్ బ్యూరో**

బడ్జెట్ సమావేశాలకు ముందు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సర్వేలో కర్నూలు జిల్లా దిగువ నుండి మొదటి స్థానంలో ఉందన్నది సుస్పష్టమైంది. కరవు ఛాయలు తప్ప అభివృద్ధి అడుగులు కర్నూలు జిల్లాలో కనిపించడం లేదన్న వాస్తవం బయటపడింది. ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో కర్నూలు, నంద్యాల ప్రాంతాల్లో భిన్నమైన పరిస్థితులుండేవి. జిల్లా పశ్చిమాన నిత్యం కరవు రక్కసి కోరలు విప్పితే, తూర్పు ప్రాంతంలో కొంత మెరుగైన పరిస్థితులుండేవి. జిల్లాల విభజన తర్వాత విభజిత కర్నూలు జిల్లా తీవ్ర దుర్భిక్ష ప్రాంతంగా మారింది. అన్నింటా వెనుకబాటు స్పష్టంగా కనిపిస్తోంది. అభివృద్ధిలోనూ..అక్షరాస్యతలోనూ ఈ జిల్లాది వెనుకడుగే. నిత్యం పనుల కోసం దూర ప్రాంతాలకు సుగ్గి పేరుతో వలసవెళ్లే గ్రామాలే ఈ ప్రాంతంలో ఎక్కువ. తుంగభద్ర, వేదవతి లాంటి నదులున్నా చేనుకు నీరందని దుస్థితి. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నిలదీసి అడిగే నాథుడు లేక అన్ని పార్టీలు విస్మరిస్తున్నాయి. దిగువకు తరలిపోతున్న జలాన్ని ఒడిసిపడతామని మాటలు చెప్పడమే తప్ప ప్రత్యక్ష కార్యాచరణ శూన్యం. ఫలితం దుర్భిక్షం. అటు వెళితే నోళ్లు తెరిచి బీళ్లుగా మారుతున్న పొలాల దర్శనం.

2లో



వేదవతి ప్రాజెక్టు



ఆర్డీస్ ప్రాజెక్టు



గుండ్రేవుల ప్రాజెక్టు



గురు రాఘవేంద్ర ఎత్తిపోతుల పథకం

# రెండు విశ్వ విద్యాలయాల మధ్య యుద్ధం

**మేజర్‌న్యూస్ ప్రతినిధి, కర్నూలు :** కర్నూలు నగరంలో ఉన్న రెండు ప్రధాన విశ్వవిద్యాలయాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం నెలకొంది. ఉర్దూ మీడియం విద్యార్థుల సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం, రాష్ట్ర విభజనలో భాగంగా కేంద్రం మంజూరు చేసిన క్లస్టర్ విశ్వవిద్యాలయం మధ్య ప్రస్తుతం గొడవ నడుస్తోంది. కర్నూలు నగరాన్ని రాజధాని చేయకుండా ఎత్తుగడ వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్థానిక ప్రజలను శాంతింపజేయడానికి 2014

మిగతా 2లో

- కర్నూలు డిగ్రీ కళాశాలకు ఉర్దూ యూనివర్సిటీకి కేటాయింపు
- అదే జరిగితే క్లస్టర్ యూనివర్సిటీ ఇబ్బందుల్లో పడుతుందని వాదన







# టెన్షన్..టెన్షన్




వైకాపా నాయకుడు చక్రపాణిరెడ్డి కారు అద్దాలను ధ్వంసం చేసిన టిడిపి మూకలు

- భయం గుప్పెట్లో బొమ్మిరెడ్డిపల్లె
- టీడీపీ గుండాల దాడులతో గ్రామం విడిచివెళ్లిన 25 కుటుంబాలు
- 10 నెలల తరువాత గ్రామానికి వైకాపా సానూభూతిపరులు
- వైకాపా సర్పంచ్ ఇంటి పై రాళ్ళదాడి
- వైకాపా నాయకుడు చక్రపాణి కారు అద్దాలు ధ్వంసం చేసిన టీడీపీ గుండాలు
- హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ టీడీపీ నాయకుల దాడులు

2లో



# ఫ్రీ హోల్డ్ ఫీవర్..

- ఫ్రీ హోల్డ్‌లో తహశీల్దార్ల ఇష్టారాజ్యం
- నివేదికలో నివ్వెరపోయే నిజాలు
- వేల ఎకరాల్లో నిబంధనల ఉల్లంఘన

**డోన్‌రూరల్, మేజర్ న్యూస్:** ఇరవై ఏళ్ళకు పై బడి అనుభవంలో ఉన్న అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులను కల్పించాలనే ఉద్దేశ్యంతో తీసుకువచ్చిందేఫ్రీ హోల్డ్ చట్టం. అసైన్డ్, చుక్కలు, ఇనాం భూములను ఫ్రీ హోల్డ్‌చేస్తామంటూ నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామ సభల ద్వారా పెద్ద ప్రచారమే చేశారు. అయితే ఆ ఫ్రీహోల్డ్ చట్టం నాటి రెవెన్యూ అధికారులు వైకాపా నాయకులకు కాసుల వర్షం కురిపించిందన్న ఆరోపణలున్నాయి. బడా బాబుల ఆధీనంలో ఉన్న పేదల భూములకు

మిగతా 7లో

సూర్య www.suryaa.com

మంగళవారం | 08 ఏప్రిల్ 2025

# అభివృద్ధిలో అట్టడుగున కర్నూలు జిల్లా

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర విభజన తర్వాత తొలిసారి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం 2019 ఎన్నికలకు ఒక ఏడాది ముందు కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. ఇక్కడి ప్రజల చిరకాల కోరికలైన వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణానికి ఒకేసారి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అన్నింటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శిలాఫలకాలు కూడా వేశారు. అయితే 2019లో తెదేపా అధికారం చేజిక్కించుకోలేకపోయింది. అధికారంలోకి వచ్చిన వైకాపా రివర్స్ టెండర్స్ పేరు మీద పనులన్నింటిని రద్దు చేసింది. ఆ తర్వాత వేదవతి, ఆర్డీఎస్ ప్రాజెక్టుల నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా పిల్లిమొగ్గలు వేసింది. ఫలితంగా నిర్మాణాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. పశ్చిమ ప్రాంతంలో నిత్యం కరవు పరిస్థితులేమిటన్నది అధ్యయనం చేసి దాన్ని ఎదుర్కొనేందుకు ఒక కార్యాచరణ సిద్ధం చేసేందుకు వైకాపా ఏర్పాటు చేసిన ఆదోని అభివృద్ధి కమిటి ఐదేళ్లయినా ఒక్క నివేదికను కూడా ఇవ్వలేకపోయింది. దీంతో పరిస్థితుల్లో ఎలాంటి మార్పు రాలేదు. అధికారంలోకి ఎవరొచ్చినా మిగిలేది కరవు ఛాయలేనన్నది స్పష్టమైంది. 2024లో జరిగిన ఎన్నికల్లో తెదేపా తిరిగి అధికార పీఠం ఎక్కింది. దాదాపు ఏడాది గడిచిపోయింది. తాను అనుమతులిచ్చిన వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల ప్రాజెక్టుల గురించి నోరు విప్పడం లేదు తాజా ప్రభుత్వం. తాజా ప్రభుత్వం ఆయా ప్రాజెక్టుల గురించిన నివేదికలు తెప్పించుకుంటుంటే ఇక్కడి జనం పొంగిపోతున్నారు. కార్యక్షేత్రంలో వీటిని ఎప్పుడు ప్రారంభిస్తారన్నది తేలాల్సి ఉంది. ఎవరైతే మంజూరు చేశారో వారే మళ్లీ అధికార పీఠం ఎక్కితే గతంలో మంజూరు చేసిన పథకాలన్నీ పట్టాలెక్కుతాయని ఆశించడం సహజం. కానీ, ఇప్పుడు ఇంకా అవి పట్టాకెక్కకపోవడం చూస్తుంటే మిగిలిన నాలుగేళ్లలో వీటిని కనీసం ప్రారంభిస్తారా? అన్న అనుమానాలు తలెత్తకపోవు. పట్టాలకెక్కని వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల ప్రాజెక్టులు పక్కన పెడితే 63 చెరువులకు నీటిని నింపే పనులు కూడా ఇంకా పూర్తి కాలేదు. నిర్మాణం పూర్తయి మూలన పడ్డ గురురాఘవేంద్ర ప్రాజెక్టును మళ్లీ పట్టాలకెక్కించే పనులేవీ జరగడం లేదు. ఇక్కడి మోటార్లను దొంగలె త్తుకెళ్లారు. విలువైన కేబుళ్లనూ దోచుకున్నారు. ఫలితంగా ఈ ఎత్తిపోతల పథకం మూలన పడింది. వీటన్నింటిని పని చేయిస్తే కొంతలో కొంతైనా మేలు జరుగుతుందనడంలో సందేహం లేదు.

ఇక, వలసలు జిల్లాకు పెద్ద సవాలేననడంలో సందేహం లేదు. ఓర్వకల్లు వద్ద పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకువస్తున్నామంటూ భారీ ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం ఛాలెంజ్‌లా మారిన వలసల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటామన్నది చెప్పడం లేదు. గ్రామాలకు గ్రామాలు ఇళ్లకు తాళాలు వేసి కడుపు చేతపట్టుకుని సుదూర ప్రాంతాలకు సుగ్గి పేరుతో వలస వెళ్లడం ఇక్కడి పేద ప్రజలకు అలవాటుగా మారింది. వందలు వేలు లక్షల్లో జనం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, గుంటూరు తదితర ప్రాంతాలకు వలస పోవడం ప్రతి ఏటా కనిపిస్తూనే ఉంటుంది. ఆ సమయంలో బడిలో హాజరు శాతం తగ్గిపోవడం గమనించవచ్చు. అంటే చిన్న పిల్లలను సైతం పనికి తీసుకుపోతున్నారన్నది ఇది స్పష్టం చేస్తోంది. గుండె దిటవు చేసుకుని ముసలీ, ముతకలను గ్రామాల్లోనే వదిలేసి వెళ్లిపోతారు ఇక్కడి జనం. వలస వెళ్లిన వాళ్లలో అనేక మంది అక్కడే చచ్చిపోయిన సందర్భాలు కోకొల్లలు. దీన్ని నివారిస్తామని చెప్పే రాజకీయ పార్టీలేవీ అధికారంలోకి వచ్చాక దీన్ని పట్టించుకోవడం లేదన్న దిఈ ఏడూ వలస వెళ్లిన వారే సాక్ష్యం. ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నా సరైన వేతనం దొరక్క వారు వలస వెళుతున్నారన్న ది సుస్పష్టమే అయినా ఇక్కడే అవసరమైన వేతనం దొరికే పని లభిస్తే వలస ఎందుకు వెళతారన్న ప్రశ్నకూ సమాధానం కరవవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాలో అభివృద్ధిని 16.5 శాతానికి చేర్చాలని ప్రభుత్వం లక్ష్యం పెట్టింది. ఇందు కోసం కర్నూలు జిల్లా సమీక్షా మండలి నేడు సమావేశం కాబోతోంది. జిల్లా ఇంఛార్జ్ మంత్రి, రాష్ట్ర భారీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షతన జరగబోయే సమావేశానికి మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. మరి ప్రభుత్వం నిర్ణయించుకున్న అభివృద్ధి లక్ష్యాన్ని పట్టాలకెక్కించేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి.

# టెన్షన్..టెన్షన్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల పరిదిలోని బొమ్మిరెడ్డిపల్లె ఒక్కసారిగా టిడిపి గుండాల దాడితో ఉలిక్కిపడింది. గతంలో బొమ్మిరెడ్డిపల్లె గ్రామ టిడిపి నాయకుడు గిరినాథ్‌చౌదరి హత్య కేసు నిందితులు అప్పుడు గ్రామానికి చెందిన వైకాపా సానుభూతిపరులు గ్రామం విడిచి వెళ్ళిన సంగతి తెలిసిందే. అజ్ఞాతంలోకి వెళ్ళిన నిందితులు హైకోర్టు ఆదేశాలనుసారం తిరిగి సోమవారం మండల పోలీసుల బందోబస్తు నడుమ గ్రామానికి చేరుకున్నారు. దీంతో గ్రామంలోకి రావడాన్ని జీర్ణించుకోలేని తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామంలో దాడులకు పాల్పడ్డారు. దీంతో గ్రామ వైకాపా సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి ఇంటిపై టిడిపి నాయకులు రాళ్ళతో దాడిచేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు చక్రపాణిరెడ్డి కారు అద్దాలను సైతం టిడిపి నాయకులు ఆగ్రహావేశంలో ధ్వంసం చేశారు. దీంతో టిడిపి నాయకులు చేసిన దాడులకు గ్రామంలోని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే భయం గుప్పిట్లో గ్రామ ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ప్రగతి పనులను వేగవంతం చేయండి

(మొదటి పేజి తరువాయి)

బండ్ రోడ్డు, మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ, రెండవ పోలీసు పటాలం నందు బైపాస్ రహదారి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పాతబస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి, వినాయక ఘాట్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌కి ఇబ్బంది కలిగిస్తూ రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లను తొలగించాలన్నారు. కిడ్స్ వరల్డ్ కూడలి అభివృద్ధి చేయాలని, స్కాడ వ్యవస్థ పటిష్టంగా నిర్వహించాలని, స్పీడ్ బ్రేకర్లకు వాహనదారులు గుర్తించేలా రంగులు వేయాలని సూచించారు. తాగునీటి సరఫరా రాత్రి వేళల్లో కాకుండ సాధ్యమైనంత వరకు పగటిపూటే సరఫరా చేయాలన్నారు. శివారు ప్రాంతాల్లో సైతం తాగునీటిని అందించాలని పేర్కొన్నారు. తాగునీటి సరఫరాపై ఫిర్యాదు రాకూడదని స్పష్టం చేశారు. పార్కుల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. శంకుస్థాపనలు చేసిన రహదారులు, మురుగు కాలువలు, మరుగుదొడ్లు వంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పూడికతీత పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు. దోమల సమస్యను పరిష్కరించాలని,107 బహిరంగ మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నగరంలో ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, మౌలిక వసతుల కల్పన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పారిశుద్ధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, తమ ఫ్యాక్టరీ నుండి హైపో ద్రావణం ఉచితంగా అందచేస్తున్నామని వాటి ద్వారా దోమల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఈ రాజశేఖర్, సిటీ ప్లానర్ ప్రదీప్,ఆర్‌ఓ జునైద్, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి, ఎంఈలు శేషసాయి, సత్య నారాయణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, వెటర్నరీ డాక్టర్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ జోన్‌లో 9మంది సిఐలు బదిలీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాయలసీమ జోన్‌లో 9మంది సిఐలకు స్థాన చలనం కల్పించినట్లు డిఐజి కోయ ప్రవీణ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బదిలీ అయిన వారి వివరాలు కర్నూలు డిటిసిలో పనిచేస్తున్న గౌతమిని నంద్యాల మహిళా పోలీస్‌స్టేషన్‌కు, నంద్యాల ఫ్యాక్షన్ జోన్‌లో ఉన్న ఎం పార్థసారథిని కర్నూలు డిటిసికి, విఆర్‌లో ఉన్న యు లక్ష్మయ్యను సిసిఎస్ త్రీ నంద్యాలకు, నంద్యాల ఉమెన్ పిఎస్‌లో ఉన్న రమేష్ కుమార్‌ను నంద్యాల విఆర్‌కు, అన్నమయ్య జిల్లా డిటీసిలో ఉన్న ఎం దస్తగిరి బాబును నంద్యాల జిల్లా సిరివెళ్ల సర్కిల్‌కు, నంద్యాల జిల్లా సిరివెళ్ల సర్కిల్‌లో ఉన్న ఎస్ వంశీధర్‌ను నంద్యాల విఆర్‌కు, అన్నమయ్య జిల్లా ఎస్,ఎస్‌టి సెల్‌లో ఉన్న వి ప్రభాకర్‌రెడ్డిని ఫ్యాక్షన్ జోన్ నంద్యాలకు, సిసిఎస్-3లో ఉన్న ఎన్ క్రిష్ణయ్యను డిసిఆర్‌బి నంద్యాలకు, డిసిఆర్‌బి నంద్యాలలో ఉన్న ఎ ఆదినారాయణరెడ్డిని అన్నమయ్య జిల్లా డిటిసికి బదిలీ చేశారు.

# మాజీ ఎమ్మెల్యే కాటసాని హౌస్ అరెస్టు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొంగనపాడు గ్రామంలో శ్రీ రామనవమి పండుగ పురస్కరించుకుని జరుగుతున్న రథోత్సవంలో పాల్గొనేందుకు వెళుతున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని సోమవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ ఇది రాజకీయ కక్ష్యసాధింపు చర్యలో భాగమేనని అన్నారు. పోలీసులు అనవసరంగా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని ప్రభుత్వం యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని ఆయన విమర్శించారు.

# రెండు విశ్వ విద్యాలయాల మధ్య యుద్ధం

(మొదటి పేజి తరువాయి)

ఆగస్టు 15న కర్నూలులో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లాకు అనేక హామీలు గుప్పించారు. అందులో భాగమే ఉర్దూ విశ్వ విద్యాలయం. ఇక రాష్ట్ర విభజన కారణంగా కొత్త రాష్ట్రం కోసం కేంద్రం మంజూరు చేసిన పలు విశ్వవిద్యాలయాల్లో ఒకటైన క్లస్టర్ యూనివర్సిటీని కర్నూలుకు కేటాయించారు. క్లస్టర్ విశ్వవిద్యాలయంలో భాగంగా కర్నూలులో ప్రతిష్ఠాత్మకమైన కేవీఆర్ మహిళా కళాశాల, కర్నూలు డిగ్రీ కళాశాల (పురుషులు)లతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న సిల్వర్ జూబిలీ కళాశాలలను కలిపారు. ఈ విశ్వవిద్యాలయ నిర్వహణకు అవసరమైన భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం జగన్నాథగట్టుపై భూములను మంజూరు చేసి భవనాల నిర్మాణానికి వీలు కల్పించింది. ఇక క్లస్టర్ యూనివర్సిటీలో భాగమైన మూడు ప్రధాన కళాశాలల భవనాలు, భూములు, ఇతర ఆస్తులన్నీ పూర్తిగా క్లస్టర్ యూనివర్సిటీలో విలీనమయ్యాయి. దాంతో ఆయా కళాశాలల వద్ద క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ మిషన్‌లో భాగమైన రాష్ట్రీయ ఉచత్తర్ శిక్షా అభియాన్ (రూసా) నుంచి నిధుల సహాయంతో పలు నూతన భవనాలు నిర్మించుకుంటున్నారు. కర్నూలు డిగ్రీ కళాశాలకు చెందిన పాత భవనానికి తోడు కొత్తగా నాలుగు భవనాలు రూసా నిధుల కింద క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు నిర్మించారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన ఉర్దూ విశ్వవిద్యాలయం ఇప్పటికీ సరైన భవనాలు లేక ఇబ్బందులు పడుతోంది. ఈ విశ్వ విద్యాలయం కోసం కర్నూలు విమానాశ్రయానికి సమీపంలో ఓర్వకల్లు సమీపాన భూములు కేటాయించారు. అయితే గత అయిదేళ్లుగా భవనాల నిర్మాణం నత్తనడకన కొనసాగుతోంది. ఉర్దూ యూనివర్సిటీ తరగతులు మొదట నగరంలోని ఉస్మానియా కళాశాల భవనాల్లో తరగతులను నిర్వహించారు. అక్కడ కేవలం ఒక ఏడాది మాత్రం ఎలాంటి ఇబ్బంలు లేకుండా కొనసాగినా ఆ తరువాత పరిపాలనాపరమైన ఇబ్బందులతో నగర శివార్లలో ఒక ప్రైవేటు భవనంలోకి మార్చారు. అక్కడ కొనసాగుతున్న విశ్వవిద్యాలయ తరగతులు తాజాగా భవన యజమాని అద్దె పెంచుతుండటంతో ఆర్థిక భారం కారణంగా తిరిగి కొత్త భవనాల కోసం ఉర్దూ విశ్వవిద్యాలయ అధికారులు వెతకడం ప్రారంభించి క్లస్టర్ యూనిర్సిటీ పరిధిలోని కర్నూలు డిగ్రీ కళాశాల భవనాలను ఎంపిక చేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. దాంతో కర్నూలు డిగ్రీ కళాశాల భవనాలను కేటాయిస్తున్నట్లు నిర్ణయం తీసుకుంది. అయితే ఇందుకు క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు అభ్యంతరం చెబుతూ కొత్తగా నిర్మించిన భవనాల్లో కొంత భాగాన్ని విద్యార్థినులకు ప్రత్యేకంగా ఒక హాస్టల్, సైన్స్ విద్యార్థుల కోసం ఆధునాతన పరిశోధనా కేంద్రం ఏర్పాటుకు ప్రణాళిక రచించారు. అయితే తాజాగా ఉర్దూ విశ్వవిద్యాలయం తరగతుల నిర్వహణకు కర్నూలు డిగ్రీ కళాశాల భవనాలు కేటాయించడం అనేక ఇబ్బందులను సృష్టించినట్లయింది. అంతేగాకుండా వెంటనే కర్నూలు డిగ్రీ కళాశాల పాత భవనాలను ఖాళీ చేసి ఉర్దూ విశ్వవిద్యాలయానికిఅప్పగించాలని ప్రభుత్వం ఆదేశించడంతో అక్కడ ప్రస్తుతం ఉన్న శాస్త్రీయ పరిశోధనా గదులు (ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లతో పాటు కంప్యూటర్ సైన్స్ గదులు) కొత్త భవనాల్లోకి మార్చాలంటే ఎంతో వ్యయ ప్రయాలకు గురి కావాల్సి వస్తుందని క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు వాపోతున్నారు. అంతేగాకుండా ల్యాబ్‌లు కొత్త భవనాల్లోకి మార్చి ఉర్దూ విశ్వవిద్యాలయానికి అప్పగించడానికి ప్రస్తుతం ఉన్న సమయం సరిపోదని వారంటున్నారు. ఈ విషయాలన్నీ క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాసినా పట్టించుకోకుండా భవనాలను కేటాయించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

**ల్యాబ్‌లను మార్చడానికి ఖర్చు రూ.కోటికి పైనే :** కర్నూలు డిగ్రీ కళాశాల భవనాల్లో ఉన్న ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, కంప్యూటర్ సైన్స్ ల్యాబ్‌లను మార్చడానికి రూ.కోటికి పైగా ఖర్చవుతుందని సమాచారం. ఈ నిధులు రాష్ట్రం తక్షణం విడుదల చేసినా ఆయా ల్యాబ్‌లు విద్యార్థులకు సేవలందించడానికి కనీసం ఆరు నెలలకు పైగా సమయం పడుతుందని తెలుస్తోంది. ఉర్దూ విశ్వ విద్యాలయం కోసం ప్రస్తుతం అద్దె ఏడాదికి రూ.50 లక్షలు. క్లస్టర్ యూనివర్సిటీ ల్యాబ్‌ల బదిలీకి అయ్యే ఖర్చు రూ.కోటికి పైగా ఉంది. ఈ నిధులు వెంటనే విడుదల చేస్తే తప్ప ల్యాబ్‌లను కొత్త గదుల్లోకి మార్చడం సాధ్యం కాదు. ఇంత శ్రమ కన్నా ఇవే రూ.కోటి నిధులను వెచ్చించి ప్రస్తుతం ఉన్న భవనంలో రెండేళ్లు కొనసాగించి ఈ లోగా చివరి దశలో ఉన్న ఉర్దూ విశ్వవిద్యాలయ భవనాల నిర్మాణం పూర్తి చేస్తే ఎవరికీ ఇబ్బంది ఉండదని క్లస్టర్ యూనివర్సిటీ అధికారులు భావిస్తున్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ఉర్దూ విశ్వవిద్యాలయ భవనాల నిర్మాణానకి ఖర్చు చేసి ఉంటే భవనాల నిర్మాణం పూర్తయ్యేదని అయితే ఆ నిధులు గత ప్రభుత్వం వెనక్కి తీసుకోవడంతో భవన నిర్మాణాలు నత్తనడకన కొనసాగుతున్నాయి.

**ఉరూ విద్యార్థులు 380, క్లస్టర్ విద్యార్థులు 3300 :** ఉర్దూ విశ్వవిద్యాలయానికి చెందిన 380 మంది విద్యార్థుల కోసం ఆలోచిస్తే క్లస్టర్ యూనివర్సిటీ విద్యార్థులు 3300 మంది ఇబ్బందుల్లో పడతారని విద్యాభిమానులు పేర్కొంటున్నారు. ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని ప్రస్తుత భవనంలో కొనసాగిస్తూ శాస్వత భవనాలను పూర్తి చేసే ఎవరికీ ఇబ్బంది లేదని వారంటున్నారు. రెండు విశ్వవిద్యాలయాల మధ్య ప్రభుత్వం అనాలోచితంగా పెట్టిన చిచ్చును తక్షణం పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. దక్షిణ భారత దేశంలోనే అతి పెద్దదైన క్లస్టర్ యూనివర్సిటీ విషయంలో కేంద్రం జోక్యం చేసుకోకముందే రాష్ట్రం సమస్యను పరిష్కరిస్తే జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువు నిలుపుకుంటుందని వారు వెల్లడిస్తున్నారు. లేని పక్షంలో ఆర్భాటం కోసం ప్రకటించిన ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని నిధుల లేమితే ఇబ్బందుల పాలు చేశారన్న అపకీర్తిని రాష్ట్రం మూటకట్టుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## వైసీపీ నాయకులు శవ రాజకీయాలు మానుకోవాలి



మాట్లాడుతున్న జనసేన కో ఆర్డినేటర్ రంజిత్

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు నియోజకవర్గంలో వైసిపి నాయకులు శవ రాజకీయాలు మానుకోవాలని ప్రజలపక్షాన నిలబడే జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప ను వైసిపి నాయకులు విమర్శించడం సిగ్గు చేటని జనసేన ఐటి కో ఆర్డినేటర్ బోయ రంజిత్ కుమార్ అన్నారు. సోమవారం ఆలూరు విశ్రాంతి భవనంలో వారు మాట్లాడుతూ తెర్నేకల్ గ్రామంలో కరెంట్ షాక్ తో ప్రతాప్ అను వ్యక్తి మరణించడానికి కూటమి ప్రభుత్వానికి సంబంధం ఉందనటం సరికాదని, తమ పార్టీ తరుపున తెర్నేకల్ వెంకప్ప ఆపదలో ఉన్న ప్రతాప్ కుటుంబానికి రూ. 1,50000 ఆర్థికసహాయం అందజేశారని గుర్తు చేశారు.వైసిపి నాయకులు దొంగచాటున సంపాదించిన డబ్బులతో రాజకీయాలు చేస్తున్నారని తమ నాయకుడు వెంకప్ప ప్రముఖ కంపెనీలో పనిచేస్తూ ఉద్యోగం ద్వారా సంపాదించిన డబ్బులతో నిబద్ధతకలిగిన రాజకీయ నాయకుడిగా ప్రజాసేవ చేస్తున్నాడని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు శవరాజకీయాలు మానుకొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. జనసేన మండలం నాయకులు చత్రపతి, మున్నా, సన, యశోద, రంగస్వామి పాల్గొన్నారు.

## ఆరోగ్యం కోసం కూరగాయలు,పండ్లు ఆహారంలో తీసుకోవాలి

### – గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ



**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రతిఒక్కరు పండ్లు, కూరగాయలు, ఆకుకూరలను ఆహారంలో తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించేందుకు అవకాశం ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. సోమవారం నగరంలోని గాయత్రి ఎస్టేట్‌లో ఉన్న శ్రీ గురుదత్త పాలి క్లినిక్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిరుపేదలకు ఆయన పండ్లు, కూరగాయలు, ఆకుకూరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1948లో స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో వరల్డ్ హెల్త్ అసెంబ్లీ సమావేశం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 7న విశ్వ మానవాళికి ఉపయోగపడే విధంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆవిర్భవించిందన్నారు. ఈ సంస్థ ప్రపంచంలోని అన్ని దేశాలలో ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ ఏడాది తల్లి పిల్లలు, వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం నినాదం తీసుకుందామని వివరించారు. ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంధ సేవా సంస్థలు, మానవతావాదులు సమాజంలోని నిరుపేదల ఆరోగ్యం, అభివృద్ధి కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు తినడం వల్ల వాటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్‌లాంటి ప్రమాదకర వ్యాధులు రాకుండ అరికడతాయని వివరించారు. ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్న నేపథ్యంలో ఎండ వేడిమికి గురి కాకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మంచి ఆహారపు అలవాట్లతో పాటు ప్రతిరోజు వ్యాయామం చేయడం అలవాటు చేసుకోవాలన్నారు.

## నంద్యాల మున్సిపాలిటీ అధికారుల అవినీతి అంతం చేయడమే ఎస్‌డీపీఐ లక్ష్యం




**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపాలిటీ అధికారుల అవినీతి, అక్రమాలను అంతం చేయడమే ఎస్‌డీపీఐ లక్ష్యమని ఎస్‌డీపీఐ నంద్యాల అసెంబ్లీ అధ్యక్షుడు ఎజాస్ హుసేన్ అన్నారు. సోమవారం స్థానిక సాయిబాబా నగర్ ఆర్చీ దగ్గర నంద్యాల మున్సిపాలిటీ అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని సోషల్ డెమోక్రటీక పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్‌డీపీఐ) నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజాస్ హుసేన్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగిన నంద్యాల మున్సిపాలిటీని ప్రస్తుత మున్సిపల్ కమీషనర్, కొంత మంది అవినీతి సిబ్బంది కలిసి భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. ఏ ఫైల్ ముందుకు వెళ్లాలన్నా, ఏ డాక్యుమెంట్ బయటికి రావాలన్నా డబ్బుతో ముడిపడి ఉందని అన్నారు. డబ్బే ప్రధానంగా కొంత మంది మున్సిపల్ అధికారులు పని చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారని అన్నారు. కమీషనర్ కలెక్షన్ కింగ్‌లా మారి డబ్బులు దోచుకుంటున్నారని, ఇటువంటి అవినీతి అధికారులపై ప్రభుత్వం విచారణ జరిపి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు ఫాసిల్ దేశాయ్, మజీద్, ఖాన్, కరిముల్లా, రిజ్వానాలం, ఎస్‌డీపీఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి : సబ్ కలెక్టర్



అర్జీలను స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

**ఆదోని, మేజర్ న్యూస్ :** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను సబ్ కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీతగడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికలను నేరుగా పర్యవేక్షణ చేసే అవకాశం కూడా ఉందన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏలోని దరఖాస్తులు వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కౌతాళం మండలం కామవరం గ్రామానికి చెందిన శివలింగప్ప సంబంధించి వృద్ధాప్య పించన్, ఇంటి పట్టా మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. ఆదోని మండలం ధణాపురం గ్రామం బీసీ కాలనీలో ఎక్కువగా మంచి నీటి కొళాయి ఉండగా, తాగునీరు వదిలిన సమయంలో అందరికి సరిపడే నీరు అందడం లేదని,వాటిలో కొన్నిటికి డ్రాఫ్ట్ వాల్స్ ఏర్పాటు చేయడం ద్వారా తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని గ్రామస్థులైన ఉమాదేవి, కాశీంబీ,శివమ్మ, తులసిలు అర్జీ సమర్పించారు. కౌతాళం మండలం వల్లూరు గ్రామానికి చెందిన ఆనంద్ సంబంధించి దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఆదోని పట్టణానికి చెందిన సూర్యపోగు మోజేస్ సంబంధించి సర్వేనెం. 159లో 8.06 ఎకరాల భూమి వారసత్వంగా సంక్రమించింది. సదరు భూమి హద్దులు సరిగా లేనందున సర్వే చేసి హద్దులు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, శ్రీనివాసరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ, డిఎల్‌పిఓ నూర్జాహాన్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఆర్‌అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఆర్టీసి డిపో మేనేజర్ మహ్మద్ రఫీ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ సత్యవతి, ఉప తహశీల్దారు గుండాల నాయక్, వలి బాష, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి దూసుకెళ్ళిన కారు

### ముగ్గురికి తీవ్ర గాయాలు



డోన్‌రూరల్, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక పాతబస్టాండ్‌లో గల దుర్గమ్మ గుడి దగ్గర టీ తాగుతున్న ముగ్గురు వ్యక్తులపై దూసుకెళ్ళిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే దుర్గమ్మ గుడి వద్ద దశరథ అనే వ్యక్తితోపాటు మరో ఇద్దరు ఫుట్‌పాత్‌పై టీ తాగుతున్నారు. అదే సమయంలో డ్రైవింగ్ శిక్షణ ఇచ్చే కారులో అనుభవం లేని మైనర్ బాలుడు డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ఒక్కసారిగా కారు ముగ్గురు వ్యక్తులపై దూసుకెళ్ళింది. ఈ ఘటనలో దశరథ అనే వ్యక్తి కాళ్ళుపూర్తిగా విరిగిపోయింది. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, క్షతగాత్రులు ముగ్గురిని మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి

### :- నగరపాలక అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ



ప్రజా ఫిర్యాదులు తీసుకుంటున్న అదనపు కమీషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో తప్పనిసరిగా పారదర్శకత పాటించాలని నగరపాలక అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 9అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమీషనర్ తెలిపారు. వచ్చిన అర్జీల్లో కొన్ని 42వ వార్డు రాజీవ్‌నగర్ నందు తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు సుబ్బయ్య,సుబ్బమ్మలు విన్నవించారు. ఎంఎం విల్లాస్ నందు డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు శివప్రసాద్, ఉదయ్ కిరణ్ తదితరులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ యన్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కె విశ్వేశ్వర్‌రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్,సూపరింటెండెంట్లు క్రిస్టోఫర్,స్వర్ణలత, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీపై ఆర్టీసీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం



ట్రాఫిక్ నియమాలపై పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీఐ మల్లికార్జున గుప్త

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ మార్గ నిర్ధేశణలో, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో, ఏఎస్పీ మంద జావళి సహకారంతో నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ సిబ్బందికి రోడ్డు సేఫ్టీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్త మాట్లాడుతూ సురక్షిత డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం, వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ వాడకాన్ని నివారించాలని అన్నారు. స్పీడ్ లిమిట్‌లను పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమ,నిబంధనలపై పోస్టర్లను బస్సుపై అంటించారు. జిల్లాలోని పలు గ్రామాల మీదుగా బస్సులు ప్రయాణించేటప్పుడు పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కలుగుతుందని సీఐ ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బార్‌అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన పూర్వ విద్యార్థులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** 1990-92 బ్యాచ్(పూర్వ విద్యార్థులు) సోమవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన హరినాథ్ చౌదరిని శాలువా, పూలమాలతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు బి మనోహర్, రాజేంద్ర ప్రసాద్, మహావిష్ణు, శ్రీకాంత్, బిసి శశికుమార్, వెంకటేశ్వర్లు, హరికిషోర్, హేమలతారెడ్డి, రాజేశ్వరి, సుమంగళి గుప్తాలు మాట్లాడుతూ తమతో పాటు చదివిన హరినాథ్ చౌదరి కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. హరినాథ్ చౌదరి ముందు ముందు ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని వారు ఆకాంక్షించారు. తన తోటి విద్యార్థులు తనను గుర్తుంచుకుని సన్మానించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## శాంతిరామ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** శాంతిరామ్ ఆసుపత్రి నంద్యాల వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్ సమీపంలో నరసింహారెడ్డి మండపంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్యాంపు ఆఫీసర్ సేతు, సురేంద్రలు తెలిపారు. ఈ శిబిరం నందు అప్పుడే పుట్టిన శిశువు నుంచి 60 సంవత్సరాల వృద్ధుల వరకు అన్ని రకాల కంటి వ్యాధులకు వైద్య అందించడం జరుగుతుందని అన్నారు. కావున మండల పరిసర గ్రామాల ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# శ్రీరామచంద్రమూర్తి పట్టాభిషిక్తుడు అయిన వేళ



శ్రీరాముల వారికి కిరీటంతో పట్టాభిషిక్తుడిని చేస్తున్న అర్చకులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**శ్రీరామనవమి రోజున శ్రీసీతారాముల వారి కల్యాణోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుగగా మరుసటి రోజు సోమవారం శ్రీరామచంద్రమూర్తి పట్టాభిషిక్తుడిని చేసి రాజ్యానికి రాజును చేశారు. పట్టణంలోని సంజీవనగర్ కోదండ రామాలయంలో శ్రీరామచంద్రమూర్తి పట్టాభిషేకం అత్యంత వైభవంగా వేద మంత్రాలతో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేసిన అనంతరం కిరీటధారణ చేసి పట్టాభిషిక్తుడిని చేశారు. శ్రీరామపట్టాభిషేకం గత 30సంవత్సరాల నుంచి బళ్ళారి వాస్తవ్యులు ఎస్‌కృష్ణ ప్రసాద్, వారి కుటుంబ సభ్యులచే కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



పట్టాభిషేకాన్ని తిలకిస్తున్న భక్తులు

# ఎద్దుల బండలాగుడు పోటీలంటేనే రైతుల్లో ఉత్సాహం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండలంలోని తూడిచెర్ల గ్రామంలో శ్రీ రామనవమి పండుగ పర్వదినం సందర్భంగా శ్రీ రాములవారి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి బండలాగు కేటగిరి ఎద్దుల పోటీలను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా హాజరై పోటీలను చెర్నకోలపట్టి ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే రాముల వారి దేవాలయంలో రాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన ఆలయ పురోహితులు స్వామివారి తీర్థ ప్రసాదాలు, ఆశీర్వచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలాగు ఎద్దుల పోటీలంటేనే రైతులకు ఉత్సాహం వస్తుందని ఆయన అన్నారు. రైతులను సంతోష పరచడానికి, వారిలో మరింత ఉత్తేజం నింపడానికి గ్రామాల్లో బండలాగు ఎద్దుల పోటీలను ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషయమని ఆయన అన్నారు. ప్రతి రైతు బాగుండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తూడిచెర్ల గ్రామ ప్రజలకు, మండల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

ప్రజలకు, మండల టీడీపీ నాయకులందరికీ శ్రీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎద్దుల పోటీల్లో 10 జతలు పాల్గొన్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఎద్దుల పోటీల్లో గెలుపొందిన ఎద్దుల యజమానులకు కమిటీ సభ్యులు, దాతల చే బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.50 వేలను 4,203.6 అడుగులు లాగి బి. లక్ష్మన్న హెచ్ ఖైరవాడి ఎద్దులు మొదటి బహుమతి దక్కించుకున్నాయి. రెండవ బహుమతి 4,147.4 అడుగులు పీ. సతీష్‌కుమార్‌రెడ్డి ఎద్దులు లాగి రూ.40 వేల రెండవ బహుమతిని, మూడవ బహుమతి రూ.30 వేలు 4,140 అడుగులు చిన్న గిడ్డయ్య ఎద్దులు లాగాయి, నాల్గవ బహుమతి 3750 అడుగుల దూరం చల్లా వెంకటరమణ ఎద్దులు లాగి రూ.20 వేల బహుమతిని, ఐదవ బహుమతిని 3518 అడుగులు డాక్టర్ రషీద్ ఎద్దులు రూ.10 వేల బహుమతిని, ఆరవ బహుమతిని 3411 అడుగులు వి.నడిపి గిడ్డయ్య ఎద్దులు రూ.5 వేల నగదును గెలుచుకున్నారు. మిగిలిని 4 జతల ఎద్దుల యజమానులకు కన్సోలేషన్ బహుమతి కింద ఒక్కొక్కరికి రూ.3 వేలు కమిటీ సభ్యులు, దాతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి, నల్లబోతుల రాముడు, సత్యనారాయణ, టీడీపీ నాయకులు సురేంద్రనాథ్‌రెడ్డి, తత్తూరు ఆలయ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, గుంద్రెడ్డి మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, రమణారెడ్డి, పద్మనాభయ్య శెట్టి, దేవసహాయం, వెంకటనారాయణశెట్టి, ఎస్‌ఐ తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలి

## – జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులన్నింటిపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని టుటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్‌పి క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 120 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార



బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ

వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి త్వరితగతిన సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. భాదితుల ఫిర్యాదులలో కొన్ని రైల్వేలో డబల్ ట్రాక్ లైన్ వర్క్ చేయించడానికి సూపర్‌వైజర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు, జొహరాపురంకు చెందిన శ్రీనివాసులు రూ.1లక్ష20వేలు తీసుకుని మోసం చేశాడని కల్లూరు మండలం చెంచునగర్‌కు చెందిన ప్రసాద్ ఫిర్యాదు చేశారు. నకిలీ పత్రాలు సృష్టించి రెండు ఎకరాల పొలానికి మేమే వారసులం అంటూ మా పొలాన్ని అమ్మడానికి ప్రయత్నిస్తున్న వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన మల్లేశ్వరి, బేబీ, నాగేశ్వరమ్మలపై చర్యలు తీసుకోవాలని కల్లూరు మండలం ఇందిరమ్మ కట్ట కాలనీకి చెందిన ఎం నాగరాజు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐ శ్రీనివాసనాయక్, ఇబ్రహీం పాల్గొన్నారు.

# గొర్రెల కాపరి కుటుంబాన్ని ఆదుకోవాలి : కురువ సంఘం నాయకులు



**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** గొర్రెల కాపరి లింగన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షులు గుడిసె శివన్న, గౌరవ అధ్యక్షులు కె కిష్టన్న, ప్రధాన కార్యదర్శి ఎంకె రంగస్వామి, కోశాధికారి కెసి నాగన్న, జిల్లా నాయకులు బిసి తిరుపాల్‌లు డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు,మంత్రాలయం రహదారి ప్రమాదంలో మృతిచెందిన గొర్రెల కాపరి కురువ లింగన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ప్రభుత్వం తక్షణమే స్పందించి మృతిచెందిన కురువ లింగన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని అలాగే గాయపడిన వారికి చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు.

# శాంతిరామ్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :**నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్ట్ ఆఫ్ మైండ్ కంట్రోల్‌పై సెమినార్‌ను నిర్వహించారు. ఈసెమినార్‌కు గీతా 4యూత్ సంస్థ వ్యవస్థాపకులు హరిదాస్ స్వామి మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. స్వామి మాట్లాడుతూ వ్యక్తి తన మనస్సును తన కంట్రోల్‌లో ఎలా ఉంచుకోవాలి, దాని ఆవశ్యకత తద్వారా పొందే ఫలితాలు తదితర విషయాలను వివరించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి సెమినార్లు ద్వారా మంచి విషయాలను తెలుసుకుని ప్రవర్తించాలని కోరారు.కార్యక్రమంలో హెచ్‌ఓడి శేషయ్య, కోఆర్డినేటర్లు వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# 16మంది రైతులకు డి నోటిఫై పత్రాల పంపిణీ



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**చుక్కల భూములు, 22ఏ1 భూములు నిషేధిత జాబితాలో ఉండి దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి 16మంది రైతులకు డీ నోటిఫై చేసిన క్లియరెన్స్ పత్రాలను అందజేశామని జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి సంబంధిత డీ నోటిఫై పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ నిషేధిత జాబితాలో ఉన్న చుక్కల భూములు, 22 ఏ1 భూములు గత ఐదారు సంవత్సరాల నుంచి వివిధ సమస్యలతో పెండింగ్‌లో ఉండి పరిష్కారం కాని సమస్యలను రికార్డులను పరిశీలించి పరిష్కారం చూపామన్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ తమ సంతోషాన్ని భావోద్వేగంతో వెలుబుచ్చుతూ కలెక్టర్‌కు అభినందనలు తెలిపారు.




**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**
మంత్రాలయం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో జూనియర్ లైన్మెన్‌గా పనిచేస్తున్న అధికారిదే హావా కొనసాగుతుంది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు స్తంభాలు మిగతా సామాగ్రి ఎవరికైనా అవసరమైతే మండల విద్యుత్ అధికారులను సంప్రదించాలి, కానీ ఇక్కడ మాత్రం ఇందుకు విరుద్దంగా ఏ వస్తువు అవసరమైనా ముందుగా జూనియర్ లైన్మెన్ సంప్రదిం చాలని అప్పుడే తమ పని సరిపోతుందని రైతులు, ప్రజలు వాపోతున్నారు. ఈ జూనియర్ లైన్మెన్ మాత్రం మంత్రాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో ఏ అవసరత ఉన్నా రైతులుగాని, మిగతా వారుగాని ఆయనను కలవలసిం దేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇక్కడ మండల విద్యుత్ అధికారిగా పనిచేస్తున్న ఆయన ఈయనకే అన్ని బాధ్యతలు ఇచ్చారనే ప్రజలు అనుకుంటున్నారు. ఈ జూనియర్ లైన్మెన్ తన బాధ్యతలు విధులు సక్రమంగా నిర్వర్తించకుండా మిగతా సిబ్బందిపై అజామాయిషీ చేస్తున్నారని సిబ్బంది గుసగుసలు వినిపిస్తున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్లు కావాలన్నా విద్యుత్ మీటర్లు కావాలన్నా, విద్యుత్ వైర్లు కావాలన్నా ఆయనను కలిసి పైకం చెల్లించాల్సిందేనని లేకపోతే పనికాదని రైతులు వాపోతున్నారు. మంత్రాలయంలోనే లాడ్జీలు వారిని కూడ మొక్కుపిండి డబ్బులు వసూలు చేస్తారన్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. మంత్రాలయంలో సప్లై నిలిపేయాలంటే సంబంధిత విద్యుత్ అధికారి నిబంధనలు ఉండాలి కానీ ఆవేమి అవసరం లేకుండా జూనియర్ లైన్‌మెన్ ఆపేసి వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి వారిపై ఉన్నతాధి కారులు స్పందించి జూనియర్ లైన్‌మెన్‌పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై మండల విద్యుత్ అధికారి ఏ ఈ గోవిందును మేజర్‌న్యూస్ సంప్రదిం చగా, అలాంటిదేమి జరగడం లేదని తెలిపారు.

## సీఎంఓ దరఖాస్తులు వెంటనే
# పరిష్కరించండి


ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తున్న నంద్యాల కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చి పరిష్కరించిన దరఖాస్తుల ఎండార్స్‌మెంట్లు ఫిర్యాదుదారులకు వెళ్లడం లేదని దీంతో ఫిర్యాదుదారుల అసంతృప్తి స్థాయిలో ఉన్నట్లు వెల్లడైందని ఈమేరకు సంబంధిత ఎండార్స్‌మెంట్లు అర్జీదారులకు చేరే విధంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. మిడుతూరు, పగిడ్యాల, దొర్నిపాడు, ఆళ్ళగడ్డ మండలాల్లో ప్రజాభిప్రాయ సేకరణ తక్కువ శాతంలో నమోదైందని సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అభిప్రాయాలు సేకరిస్తే సమస్యలు అర్థమవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో 220మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు.

## వినతుల పరిష్కారానికి
# ప్రత్యేక శ్రద్ధ చూపాలి
### – కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చిన వినతుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునాయన ఆడిటోరియంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ బి నవ్యతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో 104రీఓపెన్ కేసులు ఉన్నాయని వీటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిఎంఓ గ్రీవెన్సీలను ఆయా శాఖల జిల్లా అధికారులు సీరియస్‌గా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సర్వే ప్రక్రియను వెంటనే పూర్తి చేయండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్ ఫ్రం హోం మిస్సింగ్ ఎంప్లాయిస్, సిటిజన్స్ తదితర చేపట్టిన సర్వేలు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజకుమారి ఎంపీడీఓ, కమిషనర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సర్వే ప్రక్రియపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వరాడ్డ సచివాలయాల ద్వారా చేపట్టిన వర్క్‌ఫ్రం మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా సర్వేలపై పాలసీ విధానాన్ని రూపొందించాల్సి ఉంటుందని పెండింగ్‌లో ఉన్న సర్వేను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ, కమిషనర్లను ఆదేశించారు. జిల్లాలో ఇంకా 1,27,813 మంది వర్క్‌ఫ్రం హోం సంబంధించి పెండింగ్‌లో ఉందన్నారు. బేతంచెర్లలో 10వేలు, నంద్యాల అర్బన్‌లో 11,960, డోన్‌లో 7,553, కొలిమిగుండ్లలో 6,981, కోవెలకుంట్లలో 5,684, ఆళ్ళగడ్డ, జూపాడుబంగ్లా, నందికొట్కూరు, అవుకు, పాణ్యం, శిరివెళ్ళ, బనగానపల్లె తదితర మండలాల్లో 4వేలకు మించి వర్క్‌ఫ్రం హోం ఎంప్లాయిస్ సర్వే పెండింగ్ ఉందని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

**వేసవి ఉష్ణోగ్రతలపై కరపత్రం ఆవిష్కరణ:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వేసవి కాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ రామునాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్



ఎంపీడీఓ, కమిషనర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాటన్ వస్త్రాలను ధరించాలని, సాధ్యమైనంత వరకు ఎండ వేళల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇంటి పట్టున ఉండాలని తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ లేదా రుమాలు వంటివి తీసుకుని వెళ్లాలన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వేసవిలో తీసుకోవాల్సిన కరపత్రాలను, బ్యానర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

**పీఎం సూర్యఘర్ పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించండి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకొనేలా విస్తృత ప్రచారం కల్పించి ( పజలలో అవగాహన కల్పించాలని పెండింగ్‌లో ఉన్న ఇళ్ళ నిర్మాణాలను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ రాజకుమారి ఆర్డీవో, కమిషనర్లను, హౌసింగ్ ఏఈలను ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకొనేలా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలలో అవగాహన తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 5లక్షల 67వేల విద్యుత్ వినియోగదారులు ఉన్నారని అందులో 95,747మంది ఎస్సీ, ఎసీ వినయోగదారులు ఉండగా ఇప్పటి వరకు 87,632మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్యఘర్ సోలార్ ప్యానల్ కనెక్షన్ల కోసం పేర్లు నమోదు చేయించుకున్నారన్నారు. పీఎం సూర్యఘర్‌కు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్ళపై సోలార్ పలకలు ఏర్పాటు చేసేలా లక్ష్యాన్ని నిర్ధేశించారని కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించి లక్ష గృహాలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కిలో వాట్ యూనిట్‌కు రూ.70వేలు ఖర్చు కాగా అందులో 30వేలు, 2కి.వాకు రూ.1.40లక్షలు ఖర్చు కాగా రూ.60వేలు, 3కి.వాకు ఏర్పాటుకు రూ.2.10లక్షలు ఖర్చు కాగా రూ.78వేలు వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి కూడా బిసీలకు రూ.20వేలు సబ్సిడీ ఇచ్చే సదుపాయం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పలకల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకుల నుంచి రుణం సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వినియోగదారులకు వివరించేలా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను ఆదేశించాలని విద్యుత్ ఈఈ, డీఈలను కలెక్టర్ సూచించారు. 120మంది వెండర్స్ రిజిస్టర్ అయ్యారని ఏర్పాటు కోసం వారికి సమాచారం ఇచ్చిన వెంటనే ప్యానెల్‌ను చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో నుంచి తెప్పించి వినియోగదారుడికి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పంట రుణం పొందిన లబ్ధిదారులకు కూడా ఈ పథకం వర్తించే అవకాశం ఉంటుందన్నారు. మే 31తేదీ లోపు ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు



భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు, సర్పంచ్, స్థల దాతలు, సంస్థ సభ్యులు

**డోన్, మేజర్‌న్యూస్:** విద్యతోనే భవిష్యత్తు సాధ్యమని హైదరాబాద్‌కు చెందిన ఎపిక్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలపాల విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని రామదుర్గం గ్రామంలో ఎపిక్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలపాల విజయకుమార్ ఆర్థిక సౌజన్యంతో హోప్‌ఫర్‌లైఫ్ ఫౌండేషన్ నిర్వహకులు హిమజల పర్యవేక్షణలో నూతనంగా నిర్మించనున్న గ్రంధాలయ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆలంకొండ నాగన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎపిక్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కలపాల విజయకుమార్, హోప్‌ఫర్‌లైఫ్ ఫౌండేషన్ నిర్వహకులు హిమజ, ఆశిష్, ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ఎండి ఆలంకొండ రామాంజినేయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ గ్రంధాలయంలో పుస్తక పఠనం సామాజిక జ్ఞానంతో పాటు పోటీ పరీక్షలలకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. విద్యార్థులు కృషి, పట్టుదలతో శ్రమిస్తే జీవితంలో సాధించలేనిదేది ఉండదన్నారు. గ్రామంలో గ్రంధాలయ నిర్మాణానికి నిధుల సేకరణ కోసం కృషి చేసిన ఆలంకొండ రామాంజినేయులుని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎపిక్ సిస్టమ్స్ భరత్‌కుమార్, స్థల దాతలు సూర్యనారాయణరెడ్డి, గిడ్డారెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజినేయులు, విశ్రాంత విఆర్ఓ పెద్దపుల్లారెడ్డి, ఆర్‌టిసి వెంకటేశ్వరరెడ్డి, పోస్టల్ పక్కీరప్ప, ఆర్‌టిసి మేఘువర్ణుడు, మాజీ ఎంపిటిసి జయరాముడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి – మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** ప్రతి కార్యకర్త వైఎస్సాం సీపీ అభివృద్ధికి సైనికుడిలా కష్టపడాలని బనగానపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కార్యకర్తలకు సూచించారు. సోమవారం కోవెలకుంట్లలోని ప్రైవేట్ ఫంక్షన్ హాలులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి అనుబంధాల నూతన కార్యవర్గ సభ్యులతో, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆరు పథకాలతో ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేసి మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలతో వైఎస్సార్‌సీపీ నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు అభివృద్ధి చేసే


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

వైసీపీ వైపు మొగ్గు చూపుతారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వస్తే నాయకులను, కార్యకర్తలను వేధించిన వారు, అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. కోవెలకుంట్లలో జూదం విచ్చలవిడిగా సాగుతున్నా పట్టించుకునే నాదుడే కరవయ్యాడని వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. విచ్చలవిడిగా కుందూ మట్టిని కొందరు టీడీపీ నాయకులు అమ్ముకుంటూ సొము చేసుకుంటు న్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ నాయకుల అండదండలతో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. పేదలకు ఇచ్చిన పట్టాలను టీడీపీ నాయకులు వదలకుండా దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుంటున్నారని తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తిరిగి ప్రజలకు పంపిణీ చేస్తామని అన్నారు. అనుబంధ సంఘాలు కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని అన్నారు. రానున్న రోజుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి అధికారంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బివి నాగార్జున్ రెడ్డి, ఎల్‌వి సుధాకర్ రెడ్డి, భీమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, చిక్కెపల్లె ప్రసాద్ రెడ్డి, పొట్టి పాడు శ్రీనివాస్ రెడ్డి, లింగాల దండె శేషి రెడ్డి, జోళదో రాసి సుబ్బరాయుడు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింహ వాహనం పై
## శ్రీ లక్ష్మీ రంగనాథుడు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని తత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి రంగనాధ స్వామి తిరుణాలలో భాగంగా ఆదివారం పూల సఫారా ఉత్సవం, శ్రీ రంగనాధ స్వామి పెళ్ళి కుమారుడి చేయుట కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం శ్రీ లక్ష్మి రంగనాథస్వామి వారిని సింహ వాహన బ్రహ్మోత్సవాలలో భాగంగా సింహ వాహన సేవ కార్యక్రమాన్ని ఆలయ పూజార్లు ఈశ్వరరెడ్డి, ఈవో సాయి కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. సింహ వాహనంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తారు. మంగళవారం హంస వాహన సేవా కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు.


స్వామిని సింహ వాహనంపై తీసుకెళ్తున్న భక్తులు

సూర్య

మంగళవారం | 08 ఏప్రిల్ 2025

## నేటి నుంచి ఐరన్బండలో సుంకులాపరమేశ్వరీ, మారెమాంబ దేవర



పూజలు అందుకుంటున్న సుంకులాపరమేశ్వరి,నూతనంగా నిర్మించిన అమ్మవారి దేవాలయం

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఐరన్బండ గ్రామంలో మంగళ వారం సుంకులాపరమేశ్వరి, మారెమాంబ దేవర మహోత్స వం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం అమ్మ వారికి పోతు బలి సమర్పిస్తున్నట్లు తెలిపారు. బుధ వారం ఉదయం 5 గంటల నుంచి భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని తెలిపారు. ఈ దేవర మహోత్సవంకు పెద్దఎత్తున భక్తులు పాల్గొంటారని నిర్వహకులు తెలిపారు. మధ్యహ్నం అన్నసంతర్పణ ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

## డిఐజిని మర్యాదపూర్వకంగా కలిసిన బంగారు రాము యాదవ్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**



కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ కుమార్‌ను నంద్యాల పార్లమెం ట్ టిడిపి అధికార ప్రతినిధి పసల బంగారు రాము యాదవ్ సోమవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి చిరు సన్మానం చేశారు.

## రైతు సంబరాలను ప్రారంభించిన బి.సి రాజారెడ్డి

### – పసుపలలో హోరాహోరీగా వృషభాల బలప్రదర్శన


ప్రారంభించిన బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** శ్రీరామనవమి పండుగ సందర్భంగా మండల పరిధిలోని పసుపల గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు సంబరాలకు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై వృషభాల బలప్రదర్శన పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న రాజారెడ్డికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామనవమి పండుగ సందర్భంగా గ్రామంలో రైతులు గ్రామస్థులందరూ కలిసి రైతు సంబరాలు ఏర్పాటు చేసుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యమత్యంగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎప్పుడు పండుగ వచ్చిందండో పల్లెలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేదని ప్రస్తుతం పసుపలలో అలాంటి వాతావరణం కనిపించిందన్నారు. శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో వృషభాల బలప్రదర్శనతోపాటు ట్రాక్టర్ రివర్స్ పందెము, గుండు పందెం, కబడ్డీ పోటీలు లేడీస్ కుర్చీ పందెములు, మహిళలకు స్కిప్పింగ్ తదితర పోటీలను నిర్వహించారని గ్రామస్థులందరినీ భాగస్వాములు చేశారని అభినందించారు. గ్రామంలోని చెన్నకేశవస్వామి ఆంజనేయస్వామి ఆలయాల్లో బి.సి రాజారెడ్డి ప్రత్యేక పూజలను చేశారు. ఈ ఉత్సవాల బలప్రదర్శనలో మొదటి బహుమతి 50వేల రూపాయలు, రెండవ బహుమతి 40వేల రూపాయలు, మూడవ బహుమతి 30వేల రూపాయలు, నాల్గవ బహుమతి 20వేలు, 5వ బహుమతి 10వేలు, 6వ బహుమతి 5వేల చొప్పున అందజేస్తున్నట్లు రైతు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడానికి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సోమవారంనాడు స్థల పరిశీలన చేశారు. బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సమీపాన అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించి త్వరితగతిన క్యాంటీన్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్నా ఆలోచనతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో అన్నా క్యాంటీన్ల ఏర్పాటు చేస్తున్నామని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు.

# మిడుతూరులో కారు దగ్ధం

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని సమ్మర్ స్టోరజ్ వద్దమంటల్లో కారు దగ్ధమైన సంఘటన ప్రాణాపాయం నుండి ముగ్గురు బయటపడ్డారు.వివరాల్లోకి వెళితే సీ బెళగల్ గ్రామానికి చెందిన అమానుల్లా అనే వ్యక్తి మిడుతూరు మండలం బైరాపురం గ్రామంలో వివాహం చేసుకున్నాడు.భార్య గ్రామానికి రావడంతో అమానుల్లా బైరాపురం గ్రామానికి వచ్చాడు.కారు రిపేర్ చేయించాలని నందికొట్కూరుకు కారులో ముగ్గురు వెళ్లారు. నందికొట్కూరులో కారు రిపేర్ చేసే వాళ్ళు లేకపోవడంతో సోమవారం రాత్రి బైరాపురం గ్రామానికి వస్తుండగా నందికొట్కూరు-మిడుతూరు మధ్యలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ దగ్గర కారులో నుంచి విపరీతమైన పొగ వస్తూ ఉండటంతో ఇది గమనించిన వారు కారును సైడ్ కు ఆపి ముగ్గురు వ్యక్తులు కిందకు దిగారు.ఆ వెంటనే కారు విపరీతమైన మంటలతో బూడిద పాలు అయ్యింది. ముగ్గురు వ్యక్తులు ప్రాణపాయం నుండి బయట పడడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఫైర్ ఇంజన్ తో మంటలనురాత్రి అదుపులోకి తీసుకొచ్చారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో ఆరోగ్యం


కూరగాయలను కొనుగోలు చేస్తున్న అధికారులు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన ఉత్పత్తులతో ఆరోగ్యంగా ఉంటారని తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్,ఏఓ రంగనేతాజీలు తెలిపారు.సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు విక్రయ స్టాల్‌ను మాస్టర్ ట్రైనర్ నాగేశ్వరరెడ్డి, పెద్దవంగలి, శెట్టివీడు యూనిట్ ఇన్‌చార్జ్‌లు కదిరిభాష, నిరంజన్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్యకరమైన కూరగాయలు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు.ప్రతి సోమవారం ఈ స్టాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రసాయనాలు, పురుగుమందుల తో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తినడం వలన అనేక జబ్బులకు గురవుతున్నామని తెలిపారు. ఆరోగ్యం కోసం ఎలాంటి రసాయనాలు, పురుగు మందులు వాడకుండా సేంద్రీయ ఎరువులు, కషాయలతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓలు అనురాధ, న్యాంతుల్లా,పిఆర్ ఏఈ కొండారెడ్డి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల,ఐసిఆర్‌పిలు వీరభద్రుడు, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన ప్రారంభం - ఆశ జనక భవిష్యత్తు పై అవగాహన ర్యాలీ


ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ ఉశేని సిబ్బంది

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** ఆరోగ్యకరమైన ప్రారంభం –ఆశ జనక భవిష్యత్ అనే ప్రణాళికతో సోమవారం మండల పరిధిలోని డబ్బ్యా కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ నేగల ఉశేని ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్యదినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలతో ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ నేగ ల ఉశేని మాట్లాడుతూ ఏ తల్లి జన్మనిస్తూ మరణించకూడదు అని అలాగే ఏ బిడ్డ జన్మిస్తూ మరణించకూడదు అని తల్లి బిడ్డ క్షేమం పై ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది అని ప్రజలు ఆరోగ్యాంగా ఉంటేనే సమాజం ఆరోగ్యాంగా ఉంటుందని ప్రతిఒక్కరు ఆరోగ్య సమాజ నిర్మాణానికి తమవంతు కృషి చేయాలనీ అయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ నేగ ల ఉషేని ఆరోగ్య పర్యవేక్షకులు భాగ్యమ్మ, ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవార్డుల ప్రధానం

**నంద్యాల ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శివ బాలిరెడ్డి కాటసాని, డాక్టర్ రోహిణి విజయ్ మరియు డాక్టర్ జగదీశ్వర్ రెడ్డి లకు అవార్డులు ప్రధానం**





**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని ఎఫ్.టి.సి.సి.ఐ,సూరన ఆడిటోరియంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ అవార్డుల ప్రధానం ను మల్టీ థెరపీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ వారు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యం పై అవగాహన, వివిధ అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా హాజరైన డా. గీతా ప్రసాదిని (ఫార్మర్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ డిపార్ట్మెంట్, ఆంధ్ర ప్రదేశ్), డా. సుధా జైన్ (మిస్ ఇండియా ఎసియా పసిఫిక్ బ్రాండ్ అంబాసిడర్), డా. దీపక్ రౌత్ మరియు డా. ఏ.కే పురోహిత్ (న్యూరో సర్జన్, హోస్టర్ ప్రైమ్ హాస్పిటల్స్) వారు నంద్యాలకు చెందిన ప్రముఖ ఫిజియోథెరపిస్ట్‌లైన డాక్టర్ శివ బాలిరెడ్డి కాటసాని, డాక్టర్ రోహిణి విజయ్ మరియు డాక్టర్ జగదీశ్వర్ రెడ్డిలు ఆరోగ్యంపై ప్రజలకు చేస్తున్న సేవలను, అవగాహన కార్యక్రమాలను గుర్తిస్తూ ప్రపంచ ఆరోగ్య అవార్డులతో ఘనంగా సత్కరించారని అవార్డులు అందుకున్న డాక్టర్లు తెలిపారు.

## ఇండ్లలో దొంగతనాలకు పాల్పడే ఇద్దరు దొంగలు అరెస్టు



గజ్జి ప్రబాస్, జగన్నాథం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలో తాగుడుకు బానిసలైన ఇద్దరు యువకులు తాళం వేసిన ఇండ్లనే టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతుండడంతో సోమవారం వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు 3వ పట్టణ ఎస్ఐ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. నగరంలో పలు ఇండ్లలో దొంగతనాలకు పాల్పడి అదే వృత్తిగా ఎంచుకున్న గజ్జ ప్రబాస్ అలియాస్ గజ్జిగాడు, జగన్నాథం అలియాస్ జగన్ అనే ఇద్దరు యువకులు గత నెల 26వ తేదీన గణేష్ నగర్‌లో ఉన్న శివాలయం దగ్గర ఓ ఇల్లు తాళం వేసి ఉండగా అదేరోజు రాత్రి 12.30గంటల సమయంలో ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఉంగరాలు, వెండి పట్టీలు, సాంసంగ్ టీవీ, కుట్టు మిషన్, నాలుగు బస్తాల బియ్యంను దొంగలించారు. ఇంటి యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు దగ్గర అనుమానస్పదంగా తిరుగుతుండగా ఎస్ఐ తన బృందంతో వారిని పట్టుకుని విచారించగా మద్యంకు అలవాటైన మేము అవన్నీ రూ. 30వేలకు అమ్ముకుని తాగినట్లు తెలిపారు. అంతలో హెడ్ కానిస్టేబుల్ వారి జేబులు చెక్ చేయగా 6తులాల వెండి పట్టీలు మాత్రం లభించాయని అనంతరం వారిని తమదైన శైలిలో పోలీసులు విచారించగా 3సంచుల బియ్యం, ఒక టీవి ఉన్నట్లు గుర్తించారు. వాటిని బాధితులకు అందచేయనున్నట్లు తెలిపారు. గజ్జి ప్రబాస్‌ను జగన్నాథంను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరిద్దరు గత కొంతకాలంగా తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు చేయడమే వృత్తిగా పెట్టుకున్నారని వీరిపైన పలు స్టేషన్లలో దొంగతనం కేసులు ఉన్నాయని ఎస్ఐ తెలిపారు.

## చెన్నంపల్లిలో పేకాట- 9మంది అరెస్టు

### –రూ. 19,440లు స్వాధీనం

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామ సమీపంలో కోతికట్ట ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద పేకాట ఆడుతున్న 9మందిని పట్టుకున్నట్లు జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 52పేక ముక్కలు, రూ. 19,440లు నగదు, మూడు బైక్‌లు, 5 సెల్‌ఫోన్లు సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ 9మందితో పాటు పారిపోయిన ఇద్దరితో కలిపి మొత్తం 11మందిపై కేసు పెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ పేకాట రైడ్‌లో పాల్గొన్న ఎస్ఐ, పోలీస్ సిబ్బందిని పత్తికొండ డిఎస్‌పి వెంకట రామయ్య, రూరల్ సిఐ పులిశేఖర్‌లు అభినందించారు.

## విజేతలకు బహుమతి ప్రదానం



**బనగానపల్లెరూరల్, న్యూస్ః** శ్రీరామనవమి పండుగ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి స్వగ్రామమైన యనకండ్లలో కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కబడ్డీ పోటీలలో గెలుపొం దిన విజేతలకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ చేతులమీదుగా మొదటి బహుమతిని గణేష్ టీమ్‌కు రూ. 10వేలు, రెండవ బహుమతి, రాకేష్ టీమ్ రూ. 5వేల రూపాయలు అందుకోవడం జరిగింది.

# టిబి రహిత జిల్లా గా మార్చేందుకు అందరూ కృషి చేయాలి



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** టిబి రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నంద్యాల కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ మీటింగ్ హాల్ లో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకట రమణ అధ్యక్షతన, డిస్ట్రిక్ట్ లెప్రసి, ఎయిడ్స్ అండ్ టీ బి ఆఫీసర్ డా శారద బాయి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ లో భాగంగా జిల్లా టీబీ ముక్త పంచాయతీ కమిటీ మెంబెర్స్ చే వెరిఫై చేసి, వేయి జనాభాకు సున్నా లేదా ఒకటి కంటే తక్కువ టి బి కేసులు నమోదైన 20 గ్రామపంచాయతీలను 2023-24 మరియు 2024-2025 గాను ఎంపిక చేయడం జరిగింది. ఇందులో భాగంగా టీబీ ముక్త్ పంచాయతీ గా ఎంపిక కాబడిన గ్రామపంచాయతి లకు టీబీ ఫ్రీ పంచాయతీ సర్టిఫికెట్ తోపాటు గాంధీ ప్రతిమలు, జిల్లా మేజిస్ట్రేట్ మరియు కలెక్టరు రాజకుమారి ఈ పంచాయతీలకు ప్రశంసిస్తూ, ముందు ముందు ఒక కేసు కూడా లేకుండా అన్ని పంచాయతీలకు సందేశాన్ని ఇచ్చారు, అలాగే టి బి రహిత జిల్లా గా మార్చేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ లకు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి , జిల్లా అధికారులు మరియు డి టి సి సిబ్బంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎస్సైగా భాష్యం శ్రీనివాసులు

- హెడ్ కానిస్టేబుల్ నుండి ఎస్ఐగా పదోన్నతి
- గ్రామాలలో నాటు సారాను నిర్మూలిద్దాం



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** నాటు సారా పై గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి రాష్ట్రంలో నాటు సారాను నిర్మూలించేందుకు ప్రభుత్వం నవోదయ కార్యక్రమం ప్రారంభించిందని ఎక్సైజ్ ఎస్సై భాష్యం శ్రీనివాసులు అన్నారు . సోమవారం స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో ఎస్సైగాబాధ్యతలుస్వీకరించారు. ముందుగా తన జాయినింగ్ రిపోర్ట్ ను నందికొట్కూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ .రామాంజనేయులుకు అందజేశారు. కర్నూలు జిల్లా పత్తికొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న భాష్యం శ్రీనివాసులు, ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పైన నందికొట్కూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ కు వచ్చారు. ఎస్సైకి ఎక్సైజ్ సిబ్బంది స్వాగతం పలుకుతూ శుభాకాక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ ఎస్.ఐ జఫరుల్లా, హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్ ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ హోల్డ్ ఫీవర్..

(మొదటిపేజి తరువాయి..)

చట్టబద్దత కల్పించేందుకు రెవెన్యూ అధికారులు నిబంధనలను ఉల్లఘించి మరీ వ్యవహరించారన్న ఆరోపణలతో కూటమి ప్రభుత్వం వాటిపై పునర్విచారణ చేపట్టగా పెద్ద ఎత్తున నిబంధనల ఉల్లంఘన జరిగిందంటూ రెవెన్యూ శాఖ నిర్ధారించింది.

మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించిన డోన్ నియోజకవర్గంలో కూడా ఫ్రీహోల్డ్ భూముల విషయంలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని రెవెన్యూ అధికారులు నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. డోన్ నియోజకవర్గంలో మొత్తం 13645 ఎకరాల భూములు నిషేధిత జాబితా నుండి ఫ్రీ హోల్డ్ కాగా అందులో 6292 ఎకరాలలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. అందులో డోన్ మండలంలో 2016 ఎకరాలు, ప్యాపిలి మండలంలో 3333 ఎకరాలు, బేతంచెర్ల మండలంలో 2004 ఎకరాలు చట్టాన్ని ఉల్లంఘించి ఫ్రీ హోల్డ్ చేశారు. ఈవిధంగా నిబంధనలు అతిక్రమించి నిషేదిత జాబితా నుంచి తొలగించబడిన భూములలో 195 ఎకరాలు అక్రమ రిజిస్ట్రేషన్‌లు కాగా అందులో బుగ్గన సొంత మండలం బేతంచెర్ల లోనే 134 ఎకరాలు, డోన్ మండలంలో 40 ఎకరాలు, ప్యాపిలి మండలంలో 18 ఎకరాలు ఉన్నాయి. నాడు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో అధికారం చలాయించిన కొంతమంది నాయకులు ఈ భూ మాయాజాలంలో పాలుపంచుకున్నట్లు ఆరోపణలున్నాయి. ప్రధానంగా డోన్ నియోజకవర్గ కేంద్రం, బేతంచెర్ల, ప్యాపిలి మండల కేంద్రాలతో పాటు జగదుర్తి, ఉడుములపాడు రెవెన్యూ గ్రామాలలో భూముల ధరలు ఎక్కువగా ఉండటంతో ఆ ప్రాంతాల లోని భూములు చేజిక్కించుకు నేందుకు నాటి వైకాపా నాయకులు కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో ఫ్రీహోల్డ్ చట్టాన్ని దుర్వినియోగం చేశారన్న ఆరోపణలున్నాయి. పునర్విచారణలో వెలుగుచూసిన సదరు అవకతవకలకు సంబంధించి ఇక్కడ పనిచేసి వెళ్ళిన డోన్ తహశిల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, ప్యాపిలి తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మలకు జిల్లా కలెక్టర్ ఇప్పటికే షో కాజ్ నోటీసులు జారీ చేశారు. వీటికి సంబంధించి బాధ్యులైన రెవెన్యూ అధికారులను, రాజకీయ నాయకులపై అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా పెట్టాలని రెవెన్యూ శాఖ కూటమి ప్రభుత్వానికి సిఫార్సు చేయటంతో వారికి ఫ్రీ హోల్డ్ ఫీవర్ పట్టుకుంటుంది. అయితే కొంతమంది స్వార్థపరుల నిర్వాకం వలన మొత్తం ఫ్రీ హోల్డ్ భూములు నిషేదం లోకి వెళ్ళడంతో చాలా మంది రైతులు ఇబ్బంది పడుతున్నారట. అక్రమాలు జరిగిన వాటిపై చర్యలు తీసుకొని మిగతా వాటికి విముక్తి కలిగించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అక్రమాలకు బాధ్యులైన అధికారులు, రాజకీయ నాయకులపై చర్యలకు ఉపక్రమిస్తుందా లేక ఉపశమనం కల్పిస్తుందోనని నియోజకవర్గంలో పెద్ద చర్చ నడుస్తుంది. షోకాజ్ నోటీసులు అందుకున్న సదరు తహశిల్దార్లు నంద్యాల జిల్లాలోని కొంతమంది కూటమి నాయకుల సహకారంతో వారు కోరుకున్న ప్రాధాన్యత కలిగిన మండలాలలోనే పోస్టింగ్‌లు దక్కించుకొని విధులు నిర్వర్తిస్తుండటంతో వారిపై చర్యలు ఏమాత్రం ఉంటాయో వేచి చూడాలి మరి.

# రెండు వరుసల రహ దారి నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి బి.సి

- 12.50కోట్లతో ప్యాపిలి, యాగంటి, బనగానపల్లెకు రెండు వరుసల రహదారి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల సౌకర్యార్థం మెరుగైన రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు , మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి తెలిపారు. 12.50కోట్లతో నిర్మించ తలపెట్టిన ప్యాపిలి, యాగంటి, బనగానపల్లె వరకు రోడ్డు పనులకు సోమవారంనాడు చిన్నరాజు పాలెంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఆర్.అండ్.బి శాఖను నిర్వీర్యం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో జాతీయ రహదారులు రాష్ట్ర రహదారులు మండలస్థాయి నుండి నియోజకవర్గం వరకు రహదారుల కనెక్టివిటీ పెంచేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. సింగిల్ లైన్ రోడ్డుగా ఉన్న ప్యాపిలి, బనగానపల్లె రోడ్డును నాలుగు వరుసల రహదారి గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రమాదకర మలుపులు ఉన్నచోట నాలుగు నుండి ఐదు కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడతామన్నారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమం సమపాలనను ప్రజలకు అందిస్తూ భారత దేశంలోనే వృద్ధిరేటు పెరుగుదలలో ఆంధ్ర ప్రదేశ్ రెండవస్థానంలో ఉండటం గర్వకారణమన్నారు. గత వైసీపీ ప్రభుత్వం పంచాయితీరాజ్ వ్యవస్థను భ్రష్టు పట్టించిందని కేవలం బటన్‌నొక్కుడు కార్యక్రమాలు చేసి నాసిరకం మద్యంతో ప్రజల జీవితాలు నాశనం చేశారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఫించన్‌లు 1000 రూపాయలు పెంచి నాలుగు వేలు ఇస్తున్నామని మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తామన్నారు. ఇప్పటికే 22వేల కిలోమీటర్లు గుంతలు లేని రహదారుల నిర్మాణం చేపట్టామని రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, వంగల పరమేశ్వరరెడ్డి, పసుపల భూషన్న, మీరాపురం భాస్కర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డ పట్టణ సిఐగా యుగంధర్ బాబు బాధ్యతలు



సిఐ యుగేందర్ బాబు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణ సిఐగా యుగంధర్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రొద్దుటూరు త్రీ టౌన్‌సిఐగా పనిచేస్తున్న యుగంధర్ బాబును ఉన్నతాధికారులు ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఆళ్లగడ్డ పట్టణ సిఐగా పనిచేస్తున్న చిరంజీవిని ఫ్యాక్షన్ జోన్ కు బదిలీ చేశారు. ఈ మేరకు యుగంధర్ బాబు పట్టణ సిఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా వదిలేది లేదన్నారు.

# రాతిదూలం పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న ఏఎస్ఐ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలోని కొలుములపేట గ్రామంలో శ్రీరామనవమి పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి న్యూ కేటగిరి విభాగం వృషభరాజముల బండలాగుడు పోటీలు హోరాహోరిగా ప్రారంభమయ్యాయి.ఈ పోటీలను ఏఎస్ఐ అబ్దుల్ నబి సోమవారంప్రారంభించారు. ఈ పోటీలలో వివిధ ప్రాంతాలకు చెందిన 9 జతల వృషబాలు పోటీలలో పాల్గొన్నాయి.ఈ పోటీలలో విజేతలకు మొదటి బహుమతి రూ 50వేలు,రెండవ బహుమతి రూ 40వేలు, మూడవ బహుమతి రూ 30 వేలు,నాల్గవ బహుమతి రూ 20 వేలు,ఐదవ బహుమతి రూ 10 వేలు,ఆరవ బహుమతి రూ 8 వేలు,ఏడవ బహుమతి 7వేలు,ఎనిమిదవ బహుమతి 6 వేలు అందజేస్తారు. కార్యక్రమంలో,కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దొర్నిపాడు ఎస్ ఐ గా సత్యనారాయణ



బాధ్యతలు చేపడుతున్న దృశ్యం

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** మండలకేంద్రమైన దొర్నిపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా సత్యనారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ సత్యనారాయణ మాట్లాడుతూ నంద్యాల జిల్లా హెడ్ క్వార్టర్ లో విధులు నిర్వహిస్తున్న తనను ఉన్నతధికారులఆదేశాలమేరకు బదిలీపై దొర్నిపాడు ఎస్ గా నేడు బాధ్యతలు చేపట్టడం జరిగిందని అయన అన్నారు ఎవరైనా గ్రామాల్లో ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఏ ఎస్ ఐ రంగయ్య. కానిస్టేబుల్స్ పీరా, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రమణీయం, కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని కొలుములపేట గ్రామంలో వెలసిన శ్రీరామాలయంలో సోమవారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఉభయదారులు కానాల రామాంజనేయరెడ్డి ధర్మపత్ని మమత దంపతుల ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కళ్యాణం భక్తుల కన్నుల విందుగా రమణీయంగా,కమనీయంగా జరిగింది. ఈ కళ్యాణం వేదపండితులు శ్రీనివాసరావు వేద మంత్రోచ్ఛారణల మధ్య కొనసాగింది.కళ్యాణ క్రతువుల్లో భాగంగా ఉదయం గణపతి పూజ, పుణ్యహావచనం, కంకణ ధారణ, పట్టు వస్త్రాల సమర్పణ, 11.30 గంటల నుండి 12.45 గంటల సుమూహర్తంలో మంగళ్య ధారణ, తలంబ్రాలు తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం స్వామి అమ్మవార్లను పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హరిశ్చంద్రారెడ్డి, రఘురామిరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, విశ్రాంత ఎస్ఐ.సత్యం, మాజి సర్పంచ్ చంద్రశేఖర్రెడ్డి, వెంకట్రామిరెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ - శ్రమ్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ప్రతి వ్యక్తికి, ఆ కుటుంబానికి ఆసరగా ఉండేందుకు కార్మిక శాఖ అందిస్తున్న ఈ పోర్టల్‌ను ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే పథకాలను పొందాలని ఆత్మకూరు సహాయ కార్మిక అధికారి పి.సారా మార్గరేట్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్మిక శాఖ ద్వారా కార్మికులు తమ పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డు పొందేందుకు ఈనెల 7 నుంచి 17వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి కార్మికుడికి ఈ-శ్రమ పోర్టల్ గురించి అవగాహన కల్పించి ఏవిధంగా నమోదు చేసుకోవాల్లో ఈ శిబిరాల్లో వివరించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ - పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వం నుంచి ఏ విధంగా లబ్ధి పొందవచ్చో వివరిస్తామన్నారు. నమోదు చేసుకునే వ్యక్తులు తప్పనిసరిగా అసంఘటిత కార్మికుడై ఉండి 16 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. నమోదు కోసం ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఆధారతో అనుసంధానించిన మొబైల్ నంబర్ ఉండాలన్నారు. ఈ - శ్రమ్‌లో పేరు నమోదు చేసుకోవడం వల్ల ప్రభుత్వ సామాజిక భద్రత, సంక్షేమ పథకాలకు అర్హులన్నారు. ఆయుష్మాన్ భారత్ - ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద రూ 5లక్షల వార్షిక ఆరోగ్య కవరేజ్, అత్యవసర పరిస్థితులు, ప్రకృతి విపత్తుల సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం, భవిష్యత్‌లో వివిధ ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. అగ్రిగేటర్లు తమ వద్ద పనిచేసే కార్మికులకు ఈ - శ్రమ్ పోర్టల్‌లో వారి పేర్లు నమోదు చేయించాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు ఆత్మకూరు కార్మిక శాఖ కార్యాయాన్ని సంప్రదిస్తే వివరాలు తెలియజేయడంతో పాటు ఈ - పోర్టల్‌లో పేరు నమోదు చేస్తామని ఆమె తెలిపారు. ప్రభుత్వం అందించే ఈ సదవకాశాన్ని ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

సూర్య
మంగళవారం | 08 ఏప్రిల్ 2025



- వనరులు ఇవ్వని జలవనరుల శాఖ మంత్రి
- వేదావతి,గుండ్రేవుల,ఆర్డీఎస్, నగరడోణ ప్రాజెక్టులకు నిధులు సున్నా..
- గతవైసీపీ ప్రభుత్వంలో వేదావతికి రూ.25 కోట్లు కేటాయింపు
- టీడీపీ ప్రభుత్వం బడ్జెట్‌లో ఒక్కరూపాయి కేటాయించని వైనం
- అడుగంటుతున్న తుంగభద్ర,శ్రీశైలం డ్యామ్‌లు
- మొదలైన గ్రామీణ ప్రాంతాల త్రాగునీటి కష్టాలు

# నిమ్మకు నీరెక్కినట్లుగా నిమ్మల..?

**కర్నూలు,ఆలూరు,మేజర్ న్యూస్ః** రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా జిల్లా ప్రజలు ఆయనపై కోటి ఆశలు పెంచుకున్నారు. అయితే గత 10 నెలల టిడిపి ప్రభుత్వ పాలనలో జలవనరుల శాఖ మంత్రి జిల్లాకు ఇంచార్జి మంత్రిగా ఉన్నా గత అసెంబ్లీ బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదు. జిల్లాలో ప్రధానంగా 2014 అధికారంలోకి వచ్చిన వెంటనే గుండ్రేవులకు 2200 కోట్లు వేదావతికి 1920 కోట్లు నగరడోణ, ఆర్‌డిఎస్ రిజర్వాయర్ పనులు చేపడుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. అయితే వేదావతికి గత 2014 ప్రభుత్వంలో సర్వేలతో సరిపెట్టగా వైసిపి ప్రభుత్వం 25 కోట్ల రూపాయలు కేటాయించింది.అయితే వైసిపి ప్రభుత్వం ప్రాజెక్టులను ఆటకెక్కించిందని వేదావతి పర్యటన చేపట్టిన జిల్లా టిడిపి నాయకులు ఇప్పుడు నిధులు అడగడం లేదు. అయితే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నాడు,నేడు రెండు ప్రభుత్వాలను నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. 2024లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం వేదావతి,నగరడోణ రిజర్వాయర్‌లకు నిధులు కేటాయించి ఉంటే కరువుతో అల్లాడుతున్న జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు,పత్తికొండ నియోజకవర్గాలకు తాగు,సాగునీరందించవచ్చు. వేదావతి ద్వారా 8టిఎంసిల నీటిని సేకరించి ఆదోని,కోడుమూరు, పత్తికొండ ప్రాంతాల వరకు తాగునీరు,ఆలూరు నియోజకవర్గంలో 80 వేల ఎకరాలకు సాగునీరందించవచ్చని నిపుణులు ప్రణాళికలు ఇవ్వగా ఈ సారి తెలుగుదేశం ప్రభుత్వంలో మొదటి బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించలేదు.అయితే మంత్రి నిమ్మలకు జిల్లాలోని వామపక్ష నాయకులు రామకృష్ణ,పలువురు టిడిపి నాయకులు ఇంచార్జులు తాగు,సాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఇవ్వమని అడిగినా నిమ్మకు నీరె క్కినట్లుగా వ్యవహరిస్తున్నారు. జిల్లాకు ఇంచార్జి మంత్రిగా ఉండి ఇప్పటికే పలుమార్లు జిల్లాలో పర్యటించినా బడ్జెలో నిధులు కేటాయిస్తారని ఊహించిన టిడిపి నాయకులు జిల్లాకు ఒక్క రూపాయి కూడా కేటాయించక పోవడంతో ఆయా నియోజకవర్గాల్లో ప్రజలకు ఏమి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు. కేవలం హంద్రీనీవా కెనాల్ విస్తరణ పనులకు అది చంద్రబాబు నియోజకవర్గం కుప్పంకు నీటి తరలింపుకు దాదాపు 200 కోట్లు నిధులు కేటాయించారు.జిల్లా నుండి ఇతర జిల్లాలకు నాడు వైఎస్సార్ నేడు చంద్రబాబు శ్రీశైలం జలాశయం నుండి నీటిని తరలిస్తున్నా జిల్లా నాయకులు మాత్రం జిల్లాలో తాగునీరు లేకున్నా తమ అధినేతలను అడిగి నీటిని మాత్రం ప్రజలకు అందించలేక పోతున్నారు.నగరడోణ రిజర్వాయర్ పనులు కేవలం ఐదు నుండి 10 కోట్లు కేటాయిస్తే దాదాపు ఐదువేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయి. ఎల్‌ఎల్‌సినీటిద్వారా ఆలూరులో ఒక సమ్మర్‌స్టోరేజ్ ట్యాంక్ పత్తికొండ సమీపంలో హంద్రీనీవా ద్వారా ఒక రిజర్వాయర్ నిర్మిస్తే రెండు నియోజకవర్గ ప్రజలకు తాగునీటి కష్టాలు రాకుండా చూడవచ్చని నిపుణులు తెలిపారు. అయితే ఒకపక్క పత్తికొండ ప్రాంతంలో పందికోన రిజర్వాయర్ పనులు కూడా అసంపూర్తిగా ఉంచారు. రైతులకు సాగునీరందించడానికి పిల్ల కెనాల్‌లు ఏర్పాటు చేయడం లేదు.ఇలా జిల్లా ఇంచార్జి మంత్రిగా ఉన్న జలవనరుల శాఖ మంత్రి నిమ్మల ఏ వనరులు జిల్లాకు కేటాయించకుండా దాటవేస్తూ జిల్లాను కరువు కాటకాలలోకి నెట్టుతున్నారు.ఇప్పటికైనా జిల్లాలో అసంపూర్తిగా ఉన్న సాగు,తాగునీటి ప్రాజెక్టులకు నిధులు ఇచ్చి పశ్చిమ ప్రాంత రైతులు,ప్రజలను కరువు బారినుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



వేదావతి ప్రాజెక్టును పరిశీలిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ (ఫైల్ ఫోటో)



నిలిచిపోయిన వేదావతి పనులను చూపుతున్న టిడిపి నాయకులు (ఫైల్ ఫోటో)

## విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం ప్రోత్సాహం

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** విభిన్న ప్రతిభావంతులను రాష్ట్ర ప్రభు త్వం ప్రోత్సహి స్తుంద ని అందులో భాగంగానే ల్యాప్‌టాప్‌లు, సెల్ ఫోన్‌లను అందచేస్తుందని జిల్లా కలెక్టర్ పి రం ... సునాయన ఆడిటోరియంలో ఆయన విభిన్న ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌లను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాల్‌టెక్నిక్, డిగ్రీ తదితర ప్రొఫెషన ల్ కోర్సులు చేస్తున్న అర్హులైన వారికి ల్యాప్‌టాప్‌లు అలాగే ఇంటర్ కోర్సు పూర్తి చేసిన విభిన్న ప్రతిభావంతులకు సెల్‌ఫోన్‌లను అందచేయడం జరుగుతుందని వీటిని వినియోగించుకుని మరింత నైపుణ్యం సాధించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ బి నవ్య, డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడి రయీస్ ఫాతిమా పాల్గొన్నారు.



ల్యాప్‌టాప్‌లు అందచేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

## విచారణ చేసి చట్ట పరిధిలో న్యాయం చేస్తాం : జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్

**– పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 80 ఫిర్యాదులు**

**నంద్యాల అర్బన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని బొమ్మలసత్రం వద్దనున్న ఎస్పీ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 80 ఫిర్యాదులు వచ్చాయి. ఫిర్యాదులు అన్నింటిని చట్ట పరిధిలో విచారణ జరిపి సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ తెలిపారు. మీకు దగ్గరలోని పోలీసు స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పీ కార్యాలయాల్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయవచ్చని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.




ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

- ప్రభుత్వాలు ఏవైనా.. ఆక్రమణల పర్వం
- కాల్వ ఎవరిదన్న దానిపై పీట ముడి
- తమదికాదంటే తమది కాదంటున్న నంద్యాల-ఆళ్ళగడ్డ అధికారులు
- ప్రధాన కాల్వ కాస్తా పిల్ల కాల్వగా మారిన వైనం
- కాల్వపై అక్రమ కల్వర్టుల నిర్మాణం
- కాల్వ పోరంబోకులో భవన నిర్మాణాలు
- కాల్వను రహదారులుగా మార్చిన రియల్టర్లు
- స్పందించిన రెవెన్యూ..అక్రమార్కులకు నోటీసులు

# కెసి కెనాల్ ఆక్రమణ ఏళ్ళనాటి కథ



మురుగు కాల్వను తలపిస్తున్న కెసి కెనాల్ కాల్వ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** కర్నూలు – కడప జిల్లాల్లో సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రధానమైన కెసి కెనాల్ లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందిస్తుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రధానమైన నంద్యాల రోజు రోజుకు విస్తరిస్తుంది. ముఖ్యంగా జిల్లా కేంద్రం రియల్ ఎస్టేట్‌కు కేరాఫ్ అడ్రస్‌గా కనిపిస్తుంది. జిల్లా కేంద్రంలో అనుమతులు లేని వెంచర్లు కోకొల్లలుగా వెలిశాయి. రియల్ ఎస్టేట్ అక్రమార్కులు కెసి కెనాల్ కాల్వలను ప్రధాన ఆదాయ వనరులుగా మార్చుకున్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో కెసి కెనాల్ కాల్వల ఆక్రమణలు ఏళ్ళ నాటి కథను తలపిస్తు న్నాయి. ప్రభుత్వాలు ఏవైనా ఆక్రమణలు యద్దేచ్ఛగా కొనసా గుతున్నాయి. కాల్వలపై అక్రమ కల్వర్టులు నిర్మాణం ఒకవైపు. కాల్వ పోరంబోకులలో భవన నిర్మాణాలు సాగుతున్నాయి. రియల్టర్లు కాల్వను రహదారులుగా మార్చేసి తమ వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలతో విరాజిల్లుతున్నారు. సోమ వారం సూర్య దిన పత్రికలో చిన్నబోయిన కర్నూలు – క డప కెనాల్ కాల్వ అన్న శీర్షికతో వెలువ డిన వార్తా కథనం కెసి కెనాల్ అధికార యంత్రాంగం కాల్వ ఎవరిదన్న దానిపై కొత్త పీట ముడిని వేసింది. ఆక్రమణకు గురైన చాబోలు సర్వే నెంబర్ 28 తమది కాదంటే తమది కాదని ఆళ్ళగడ్డ, నంద్యాల అధికారులు సరికొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారు. సూర్య వార్తా కథనంపై రెవెన్యూ శాఖ స్పందించి ఆక్రమణదారులకు నోటిసులను జారీ చేసింది. కెసి కెనాల్ కాల్వ ఆక్రమణలు త్రవ్వే కొద్ది ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూస్తున్న వైనం పై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.జిల్లా కేంద్రంలోని సాగునీటి ప్రాజెక్టు అయిన కెసి కెనాల్ కాల్వ ఆక్రమణలతో ప్రధాన కాల్వ కాస్తా పిల్ల కాల్వగా మారి పోయింది. రాజకీయ అండదండలతో రియల్ ఎస్టేట్ మాఫియా, అక్రమార్కులు చెలరేగిపోతుండటంతో పట్టాదారులు తమ భూ ములను కోల్పోతున్నారు. గడచిన ఐదేళ్ళుగా చాబోలు సర్కిల్ వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారం రూ. కోట్లకు పడగలేత్తింది. ఎకరా భూమి రూ. కోట్లు పలుకుతుండటంతో అక్రమార్కులు కెనాల్ కాల్వను చిద్రం చేశారు. ప్రధాన కాల్వను ఇరువైపుల ఆక్రమిం చేశారు. అర్థ, అంగ బలం ఉన్న రియల్ ఎస్టేట్ మాఫియా, అక్రమార్కులు ప్రధాన కాల్వను పలుచోట్ల దిశను మార్చేశారు. నూనెపల్లె నుంచి పొన్నాపురం వరకు సాగే సప్లయ్ చానెల్ అనుబంధమైన కెనాల్ కాల్వ ఎకరాల్లో విస్తరించింది. సర్వే నెంబర్ 28లో 4.12 ఎకరాలు ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ఎకరా కూడా కనిపించడం లేదు. ప్రధాన కాల్వ ప్రవహించే ప్రాంతాల్లో అక్రమ కల్వర్టులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిర్మించుకున్నారు. కాల్వను పూడ్చేసి రహదారులను ఏర్పాటుఉ చేసుకున్నరు. మరి కొందరు అక్రమార్కులు కాల్వ పోరంబోకును పూడ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ఇంటి స్థలాలుగా మార్చేశారు. సూర్య వెలుగులోకి తెచ్చిన ఆక్రమణలు కెసి కెనాల్ అధికార యంత్రాంగంలో సరికొత్త అంశానికి తెర లేచింది. సర్వే నెంబర్ 28లోని కాల్వ తమది కాదని నంద్యాల అధికారులు చెబుతూనే ఆళ్ళగడ్డ సబ్ డివిజన్‌కు చెందిన దిగా చెబుతున్నారు. ఆళ్ళగడ్డ సబ్‌డివిజన్ అధికారులు ఆళ్ళగడ్డకు , నంద్యాలకు సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. నూనెపల్లె సప్లయ్ చానెల్ నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోకి వస్తుందని ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇందుకు కారణం లేకపోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిధిలో మార్పులు జరిగినట్లు ఆళ్లగడ్డ, నంద్యాల సబ్ డివిజన్ అధికారులు చెప్పుకొస్తున్నారు. ఇదే సమయంలో ఆక్రమణలపై నంద్యాల రూరల్ రెవెన్యూ అధికారులు స్పందించారు. కెసి కెనాల్ కాల్వను ఆక్రమించిన ఆక్రమణదారులకు నోటిసులు జారీ చేశారు. సర్వే శాఖతో సర్వే చేసి ఆక్రమణ దారులం దరికి నోటిసులు జారీ చేయనున్నారు. ప్రాజెక్టుల ఆక్రమణల పై ఆక్రమణల చట్టం 1905 పై అధికార యంత్రాంగంలో అవగాహన లోపం స్పష్టంగా కని పిస్తుంది. చట్టం 1905 పర్యవేక్షణ బాధ్యత రెవెన్యూ యంత్రాంగానిదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ప్రాజెక్టు ఆక్రమణకు గురయితే మండల మేజిస్ట్రేట్ హోదాలో తహశీల్దార్లకు ఆక్రమణల తొలగింపు బాధ్యను చట్టంలో పొందు పరచినట్లు నీటి పారుదల నిపుణులు చెబుతున్నారు. మొత్తం మీద రియల్ ఎస్టేట్ మాఫియా, ఆక్రమణదారుల దె బ్బకు కెసి కెనాల్ కాల్వ కుదేలు కావడం కొసమెరుపు.